06ATP27_06ATP27.qxd 17-02-2026 PM 10:12 Page 1



# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నులి పురుగుల నివారణ దినోత్సవం

**- విద్యార్థులకు అల్బెండోల్ మాత్రలు అందించిన ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందిస్తున్న ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరిగింది. ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ కళాశాలలోని 70 మంది విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి అల్బెండలోల్ 400 ఎంజీ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ మాట్లాడుతూ ప్రతి 6 నెలలకు ఒకసారి డీవార్మింగ్ చేయడంవల్ల కడుపులో ఉండే నులిపురుగులను నివారించవచ్చన్నారు. దీనివల్ల పిల్లల్లో పోషకాహార శోషణ శక్తి మెరుగుపడుతుందని ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. నులిపురుగుల నివారణకుగాను మల, మూత్ర విసర్జన అనంతరం చేతులను సబ్బు లేదా లిక్విడ్‌లతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, ఆరోగ్య కార్యకర్త నిమ్మల వెంకటేష్, సచివాలయ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్త సుంకమ్మ అధ్యాపకులు మహబూబ్ సుభాన్, చైతన్యరెడ్డి, పి.సుబ్బరాయుడు, వి.ప్రేమలత, సిబ్బంది సాధిక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# టింబక్టివ్ కలెక్టివ్ ఆధ్వర్యంలో స్ప్రింక్లర్ల పంపిణీ

రామగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని పోలేపల్లి గ్రామంలో టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు స్ప్రింక్లర్లు, పైపులు పంపిణీ చేశారు. చెలిమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘాల ద్వారా నీటి వనరుల మరమ్మత్తులు, సేంద్రీయ వ్యవసాయం నిర్వహణ చేపడుతోంది. తక్కువ నీటితో వ్యవసాయం చేయాలన్న లక్ష్యంతో ఈకార్యక్రమాలు చేపడుతున్నారు. రైతులకుఇన్‌పుట్ సబ్సిడితో అందించిన వీటిని సద్వినియోగం చేసుకుని సేంద్రీయ వ్యవసాయం వైపు ఉఅడుగులు చేయాలనితెలిపారు. దుబ్బార్లపల్లి, పోలేపల్లి గ్రామాల రైతులకు వీటికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టింబక్టు, కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌సుకన్య, రాయలసీమ వాటర్‌ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్, కోఆర్డినేటరర్ రరవి, కాల్వపల్లి సీఈఓ చిరంజీవి, ముత్యాలప్ప, రవి పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే కోసం ప్రత్యేక గ్రామ సభలు

అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు సుబ్బారావు

ప్రభుత్వం రైతుల రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ సరే వ్పై గ్రామ సభలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా మధుడి, నర్సాంబుది గ్రామాల్లో తహశీల్దారు సుబ్బారావు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ప్రకాష్, చంద్రమౌళి, సర్వేయర్ మారుతి, కార్తిక్, రంగ తదితరులు పాల్గొన్నారు. ఈ సర్వే పూర్తి అయిన తర్వాత రైతులకు వారి భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు, ప్రభుత్వ అధికారిక ముద్రతో ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఈ రీ సర్వేలో రైతులకు భూములకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటస్వామి, శివకుమార్, కన్వీనర్ తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ ప్రధానన కార్యదర్శి విశ్వనాథ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, నాయకులు జయరామ్, శ్రీధర్, కృష్ణప్ప, గోవిందు, రంగప్ప పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరికలు

**డ్రగ్స్ నేరాలు, ప్రమాదాలపై అవగాహన వచ్చేవిదంగా ఫ్లెక్సీల ఏర్పాటు**



కాలనీల్లో ఫ్లెక్సీలను ఏర్పాటుచేయిస్తున్న టూటౌన్ సీఐ రెడ్డప్ప

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని టూటౌన్ సీఐ రెడ్డప్ప పేర్కొన్నారు. పట్టణంలోని టూటౌన్ పరిదిలో డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలు, శాంతిభద్రతలు, లైంగిక వేధింపులు తదితర వాటిపై మంగళవారం ఎస్పీ సతీశ్ కుమార్‌ఆదేశాల మేరకు కేతిరెడ్డి, ఇందిరమ్మ. వైఎస్ఆర్ తో పాటు పలు కాలనీల్లో ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సీఐ రెడ్డప్ప మాట్లాడుతూ.... పోలీసులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన వచ్చే విధంగా బొమ్మలను చిత్రీకరించారు. నేరాలకు దూరంగా ఉంటే కుటుంబంపై ఏ విధంగా ఉంటుంది. నేరాలకు పాల్పడే కుటుంబం ఏవిదంగా ఇబ్బంది పడతాయనే విషయం తెలిసే విధంగా ఫ్లెక్సీలలో బొమ్మల రూపంలో చిత్రీకరించారన్నారు.పిల్లలపై లైంగిక వేదింపులకు పాల్పడితే పోక్సో చట్టంకింద శిక్షలకు గురవుతారన్నారు. అదేవిధంగా హెల్మెంట్లు లేకుండా వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు సంభవిస్తే మరణించడమే కాకుండా కుటుంబాలు ఏవిధంగా ఇబ్బంది పడతాయో తెలియజేసేవిధంగా చిత్రాలు వేయించడం జరిగిందన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టులకై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**- ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ ఉరవకొండ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్థులకు ఈనెల 19, 20, 21 తేదీల్లో ఉదయం 9 గంటలకు అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు రెవెన్యూ డివిజినల్ అధికారుల కార్యాలయంలో ఇంటర్వ్యూవులు జరుగుతాయని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి తెలిపారు. మంగళవారం సీడీపీవో స్థానిక విలేఖరుల మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకై గత ఏడాది డిసెంబర్ 22న నోటిఫికేషన్ వెలువడిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కల్గిన వారికి ఇంటర్వ్యూల కోసం ఇదివరకే కాల్ లెటర్లను పంపడం జరిగిందన్నారు. కాల్ లెటర్లు అందుకున్న అభ్యర్థులు ఒరిజినల్ కాల్ లెటర్, 10వ తరగతి మార్కుల జాబితా, టి.సి, కులము, ఆదాయం, నివాసం నిర్ధారణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డులతో నిర్ణయించిన తేదీల్లో ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుందని సీడీపీవో వివరించారు.

# వైభవంగా వీరభద్రుని రథోత్సవం

వజ్రకరూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రథాన్ని లాగుతున్న భక్తులు



విశేష అలంకారంలో వీరభద్ర స్వామి

మండలంలోని తట్రకల్లు గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి రథోత్సవాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే మూలవిరాట్లకు అర్చకులు రాఘవేంద్ర, మల్లికార్జునులు అభిషేక, అర్చనలు నిర్వహించారు. భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన చేశారు. భద్రకాళి వీరభద్ర స్వామివార్లకు కళ్యాణం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో అధిష్టించారు. పల్లకిలో వీరభద్రుని ఉత్సవమూర్తి నుంచి పారాట కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం భక్తులు రథాన్ని లాగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డ్రోన్ ద్వారా పరిసర ప్రాంతాలను పరిరక్షించారు.

# అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు డ్రోన్లతో ప్రత్యేకంగా నిఘా పెట్టండి..

**కొత్తచెరువు ఆఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ**

**పోలీసు అధికారులతో నేర సమీక్ష**

**పుట్టపర్తి డిఎస్పీ విజయ్ కుమార్**

కొత్తచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పోలీస్ అధికారులతో నేర సమీక్ష నిర్వహిస్తున్న డి.ఎస్.పి విజయ్ కుమార్

అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు పోలీసులు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచాలని పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ పేర్కొన్నారు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం కొత్తచెరువు ఆఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నుపుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్బంగా నమోదైన కేసుల్లో, పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో నేరాలు యొక్క పరిస్థితులపై సీఐ మారుతి శంకర్ తో ఆరాతీశారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు కేసులపై సమీక్ష చేయాలన్నారు. పోలీస్ అధికారులతో నేర సమీక్ష.. కొత్తచెరువు,బుక్కపట్నం ,పుట్టపర్తి అర్బన్, రూరల్ సి ఐ,ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పుట్టపర్తి సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. డ్రోన్ తో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పేకాట, గంజాయి మహిళా నేరాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. గ్రామాలకు వెళ్లి ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రౌడీ షీటర్ల పై నిఘా ఉంచాలని సూచించారు. సిబ్బంది నిబద్ధత పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పి తో పాటు, సి ఐ మారుతి శంకర్, ఎస్సైలు శ్రీనివాసులు ,నారాయణరెడ్డి ఏఎస్ఐ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఏపీఎంఐపీ పథకంపై రైతులకు అవగాహన సదస్సు

అమరాపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతివనం నందు రైతులకు వ్యవసాయంలో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడంపై ఏపీ ఎమ్ఐపి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, ఎంఐఏఓజి ఎన్ నరసింహప్ప, ఆటో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ఏఎస్ఎం కె జయరాంలచేత బుధవారం ఉదయం 10 గంటలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం అధ్యక్షుడు ఉదుగూరు శివకుమార్, గౌరవ అధ్యక్షులు ఏ నారాయణప్ప, ఆర్ జయ కుమార్, అమరాపురం జడ్పిటిసిస్వారక్క నరసింహమూర్తిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎస్సీ బీసీ ఓసీ మైనారిటీ రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నీటి సంరక్షణ ద్వారా అధిక లాభాలు సాధించాలని అధికారులు అందించే సూచనలు సలహాలను పాటించాలని వారు పేర్కొన్నారు. ఏపీఎంఐపీ ద్వారా సన్న చిన్న కారు రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ మరియు దరఖాస్తు విధానం బిందుసేద్యంద్వారా పంటసాగు తదితర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దళితుడిపై దాడి...వాహనాలు ధ్వంసం

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



బాధితున్ని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మండలంలోని బేతాపల్లి గ్రామంలో బోయగడ్డ నాగరాజు అనేవ్యక్తిపై దాడికి పాల్పడి కాంపౌండ్‌లో ఉన్న వాహనాలను ధ్వంసం చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్‌బాబు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. నాగరాజు కుమారులు లోకేష్, సంతోష్ లు నంద్యాల జిల్లా తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి గ్రామంలో జాతరకు వెళ్లారు. అక్కడ బేతాపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి యువకులతో చిన్నపాటి వాగ్వాదంజరిగింది. అక్కడిపెద్దమనుషులు సర్దుబాటుచేసి పంపారు. అయితే మనసులో ఉంచుకున్న వారు రాత్రి కళ్యాణ్, సుధాకర్‌తోపాటు పలువురు వారిఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఆ సమయంలో యువకులు అందుబాటులో లేకపోవడంతో అతని తండ్రి నాగరాజుపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. అనంతరం కాంపౌండ్‌లో ఉన్నకారు, ద్విచక్రవాహనాన్ని ధ్వంసం చేశారు. అందిన ఫిర్యాదు మేరకు సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా బాధితున్ని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్, నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల దళితులపై దాడులు ఎక్కువయ్యాయని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అందిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



వాహనాలు ధ్వంసమైన దృశ్యం

# చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తికి ఉరిశిక్ష వేయాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ డిమాండ్**

గోరంట్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ (ఫైల్‌ఫోటో)

మదనపల్లిలో అభం శుభం తెలియని ఒక చేనేత కార్మికుడి కుమార్తె 7 ఏళ్ళ ప్రియ అనే చిన్నారిని అతి దారుణంగా అత్యాచారం చేసిన వ్యక్తికి ఉరి శిక్ష వేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారిని హత్య చేసి తన ఇంటి దగ్గర ఉన్న నీటి డ్రమ్ములో కుక్కిన దౌర్భాగ్యుడికి ఉరి శిక్ష విధించాలని లేదా ఎన్‌కౌంటర్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎవరు ఇటువంటి ఆలోచన కూడా చేయకూడని కఠిన శిక్షలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. బాధిత కార్మిక కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి అండగా నిలవాలని ఆయన కోరారు.

# ఫోటో గ్రాఫర్ల ఆర్థిక చేయూత

పరిగి ఫిబ్రవరి 17( ప్రభాతవార్త):



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రంలో పరిగి ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వారు తోటి ఫోటో గ్రాఫర్ కుటుంబానికి మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు, ఇటీవల లేపాక్షి మండల చోళసముద్రంలో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలో మరణించినటువంటి ఫోటోగ్రాఫర్ షమీ కుటుంబానికి 6300 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,వారు మాట్లాడుతూ, మొదటగా ఆకుటుంబాన్ని పరామర్శించి, భగవంతుడు వాళ్ళకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకొని, మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో,పరిగి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



బడి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తి పరిధిలోని జగరాజుపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19 ఏళ్ల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బాలబాలికలలో రక్తహీనతకు జీర్ణవ్యవస్థలో ఉండే నులిపురుగులే ప్రధాన కారణమని, వాటిని అరికట్టేందుకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 3,66,225 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, వివిధ శాఖల సమన్వయంతో 98.96 శాతం మందికి మాత్రలు అందించినట్లు తెలిపారు. మిగిలిన వారికి సెప్టెంబర్ 24న ఉచితంగా మాత్రలు అందించనున్నట్లు చెప్పారు.రెండేళ్ల లోపు పిల్లలకు అర మాత్ర, 2 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు పూర్తి మాత్రను ఆహారం తీసుకున్న తర్వాత శుభ్రమైన తాగునీటితో ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అనుబంధ నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బందికి సూచించారు.మాత్రల పంపిణీతో పాటు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, గోళ్ల కత్తిరించుకోవడం, చెప్పులు ధరించడం వంటి ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించారు.విటమిన్లు ఏ, బి, సి, డి, ఈ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యవంతమైన భావి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఫైరోజా బేగం, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

గుడిబండ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మృతి చెందిన ఆదినారాయణ (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని మోపురుగుండు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బుక్కపట్నం మండలానికి ఆదినారాయణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు.దేవరహట్టి గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న తుమ్మలప్పకు తీవ్ర గాయాలయ్యాయి.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తుమ్మలప్ప, ఆదినారాయణ శివారాత్రి సెలవులకు సొంత ఊర్లకు వెళ్ళి తిరిగి వస్తున్న ఆదినారాయణ,తుమ్మలప్ప ద్విచక్ర వాహనాన్ని పరిగి సమీపంలో కారు ఢీకొనడంతో ఆదినారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు.తుమ్మలప్పకు తీవ్ర గాయాలవ్వడంతో హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

# జేఈఈ మెయిన్స్‌లో జాతీయస్థాయిలో కళ్యాణదుర్గం విద్యార్థి ప్రతిభ

**99.92 శాతంతో సత్తా చాటిన పోట్ల సాయి చరణ్**

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



జేఈఈ పరీక్షల్లో జాతీయస్థాయిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన సాయి చరణ్

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన విద్యార్థి పోట్ల సాయి చరణ్ జాతీయస్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ – 2026 ఫలితాల్లో 99.92 శాతం మార్కులు సాధించి అసాధారణ ప్రతిభను కనబరిచారు. ఈ ఘనతతో కళ్యాణదుర్గం పేరును జాతీయ స్థాయిలో వెలుగులోకి తీసుకు వచ్చినట్లు పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణదుర్గానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు పోట్ల వెంకటేశులు, సరస్వతి దంపతుల కుమారుడైన సాయి చరణ్, ప్రస్తుతం విజయ వాడలోని శ్రీ చైతన్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తన విజయానికి ప్రధాన కారణాలని సాయి చరణ్ తెలిపారు. ఈ విశిష్ట ఫలితంతో భవిష్యత్తులో దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రముఖ ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో సీటు సాధించి ఉన్నత విద్యను అభ్యసించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సాయి చరణ్ సాధించిన ఈ గొప్ప విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, మిత్రులు మరియు స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అల్బెండజోల్ మాత్రలతో రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణ

**- రాకెట్ల, పి.కౌకుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నులిపురుగల నివారణ దినోత్సవం**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రాకెట్ల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్

అల్బెండజోల్ మాత్రలతో పిల్లల్లో రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించవచ్చని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీచందన, వైద్య ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలపరిధిలోని రాకెట్ల, పి.కౌకుంట్ల జెడ్పి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణకై విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలువేసే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఆహారం తినడానికి ముందు, మలమూత్ర విసర్జన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. లేకుంటే నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి రక్తహీనత ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ 6 నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, హెల్త్‌సూపర్‌వైజర్లు శేఖర్,స్వర్ణలత, ఏఎన్ఎం ఆశాజ్యోతి, పీడీ చంద్రశేఖర్, పి.కౌకుంట్ల జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఏఎన్ఎం కళావతి, ఆశ కార్యకర్తలు ఈశ్వరమ్మ, మహాదేవి,

# 21న ఉరవకొండలో జాబ్‌మేళా

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.వి.ప్రతాపరెడ్డి**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్, వెలుగు సంయుక్తంగా ఈనెల 21వ తేదీన శనివారం ఉరవకొండ పట్టణంలోని వెలుగు కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతోందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.వి.ప్రతాపరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్‌మేళాలో ఫస్ట్‌సోర్స్, ఈవోఎస్ గ్లోబ్, హోమ్ క్రెడిట్, నిట్-ఎక్సిస్, ఎల్ఎంఎస్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థుల కనీస విద్యార్హత 10వ తరగతి కాగా ఇంటర్, ఐటీఐ, డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసుగల స్త్రీ, పురుషులు హాజరు కావచ్చన్నారు. జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాల కోసం మోబైల్ నంబర్ 88978 10480కు సంప్రదించాలని కోరారు.

# ఎంజెబి పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

రామగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మండలంలోని పేరూరులోగల మహాత్మాజ్యోతి భాపూలే బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపిడిఓ గంగావతి, డిప్యూటీ ఎంపిడిఓలు ప్రవీణ్‌బాబు, సుబ్రహ్మణ్యంలు పాఠశాలకు వెళ్లి ముఖ్యంగా పాఠశాలలో అమలుల చేస్తున్న భోజన మెనూను తనిఖీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం నాన్‌వెజ్ అందించడంతో వాటిని పరిశీలించారు. భోజనాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని ఆరాతీశారు. విద్యార్థులతో భోజజనం మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేరూరులోని సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రీన్ అంబాజిడర్లకు వేతనాలు సక్రమంగా అందించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై గ్రీన్ అంబాజిడర్లతో కలిసి పరిశీలించారు.

# యూనిఫైడ్ సర్వే పరిశీలించిన ఎంపిడిఓ

అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



యూనిఫైడ్ సర్వేను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

మండల వ్యాప్తంగా ఇంటింటా యూనిఫైడ్ సర్వే జరుగుతోంది, పంచాయితీ కార్యదర్శిలు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది యూనిఫైడ్ సర్వేలో నిమజ్ఞమయ్యారు. హహెచ్‌డి హల్లి పంచాయితీలో జరుగుతున్న సర్వేను ఎంపిడిఓ గంగాధర్ పరిశీలించారు.

# చిన్నారులకు ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ

అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



చిన్నారులకు మాత్రలు వేస్తున్న దృశ్యం

నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా చిన్నారుల కడుపులో నులిపురుగులు ఉండటం మూలంగా వారి ఎదుగుదలకుల ఇబ్బంది అవుతుందన్న ఉద్దేశ్యంతో నులిపురుగుల నివారణ కోసం ఆరోగ్య శాఖ ప్రత్యేక డ్రైవ్‌ని చేపట్టింది. ఇందులో భాగంగా డా.శివానంద, ఆసుపత్రి సిబ్బంది మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం మాత్రలు వేశారు. అగళి కెజిఎ గుప్తా కళాశాలలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, చిన్నారులకు ఈ మాత్రలను వేశారు. ఎల్‌కెజి, యువకెజి పిల్లలకు ఒక మాత్రలో సగభాగం వేయాలని, ఒకటవ తరగతి నుంచి పైబడిన వారికి ఒక మాత్ర వేయాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘురామ్, హెచ్ఎం వీరభద్రప్ప, టీచర్లు, అధ్యాపకులు, ఆరోగ్య కార్యకర్త గీత తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలు

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

పట్టణంలో ఈనెల 19న గురువారం సాయం త్రం హిందూదర్శాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రిసత్యకుమార్యాదవ్‌ఆధ్వర్యంలో మహాశోభాయాత్రను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈశోభాయాత్ర గాంధీనగర్ చౌడమ్మదేవి. నుంచి ప్రారంభమై అటల్‌బిహారీవాజ్‌పేయి సర్కిల్‌వరకు కొనసాగుతుందన్నారు. శివాజీ పరాయిస్త్రీని తనతల్లి, అక్క,చెల్లలుగా భావించిన మహనీయుడన్నారు. ప్రాంతం,బాష అనేబేదాలులేకుండా జాతి సమైక్యత, దేశసమగ్రత, ధర్మపరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతనాయకుడిగా శివాజీ నిలిచారన్నారు.ఈశోభాయాత్రకు యువత, మహిళలు, పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ప్రకటనలో పిలుపు నిచ్చారు.

## యాడికిలో లేగదూడల ప్రదర్శన



లేగదూడలను ప్రదర్శిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రంలోని పశు వైద్యశాల ఆవరణలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అనంతపురం వారి సౌజన్యంతో మేలు జాతి లేగదూడల ప్రదర్శన శిబిరం నిర్వహించారు. యాడికి, పెద్దపేట గ్రామాల నుండి 58 మేలు జాతి లేగదూడలు ప్రదర్శనలో వుంచారు. వాటిని పరిశీలించి మూడు మేలు జాతి దూడలకు బహుమతులు ప్రదానం చేసినట్లు పశు వైద్యాధికారులు తెలిపారు. రైతులకు వంద శాతం సబ్సిడీతో లింగ నిర్ధారిత వీర్యం 90 శాతం ఖచ్చితంగా ఆడదూడలు పుట్టే వీర్యాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం

జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయిసుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో యాడికి మండలంలోని అంగన్‌వాడి సెంటర్లు, పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ మాత్రలు వేశారు. ఇందులో భాగంగా యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఎంఇఒ కాశెప్ప, ఎంఇఒ-2 సీతారామాంజనేయులు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అలాగే హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లలకు కడుపులోని నులిపురుగులను నివారించవచ్చన్నారు. పిల్లలకు రక్తహీనత, పోషకాహారలోపం ఉన్నా ఈ ఆల్బెండజోల్ మాత్రల ద్వారా సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, పిహెచ్ఎన్ శోభకుమారి, మేల్ సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సుమంగళ, ఆశా కార్యకర్తలు సుభాషిని, శ్రీలక్ష్మి, సువార్తమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పట్టణంలోని పుట్లూరురోడ్డులోని అంబాభవాని దేవాలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని స్వకుల సాలి సమాజం సభ్యులు, మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పండితులు వేదమంత్రాలు నడుమ శివపార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని చూడడానికి పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. సాయంత్రం అంబాభవాని దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించారు.

## సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- సమ్మెకు వెళుతున్నట్టు ప్రకటన**



నిరసన వ్యక్తం చేస్తున్న పిఏసిఎస్ ఉద్యోగులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని ఆ సంఘం ఉద్యోగులు మండల కేంద్రంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట నిరసన తెలియచేశారు. జీవో నెంబర్ 35ను వెంటనే అమలు పరచి ఉద్యోగస్తులందరికీ ప్రొసీడింగ్స్ ఇచ్చి డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించాలని, ప్రతి 5 యేళ్లకు వేతన సవరణ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు జరగనందుకు 2019, 2024కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేయాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, గ్రాట్యుటీ సిలింగ్, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలనే పలు డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. సమ్మలు పరిష్కరించేంత వరకూ సెమ్మెను కొనసాగిస్తామని ఓడిసి, అల్లాపల్లి, నల్లమాడ, అమడగూరు సిఈఓలు రామ్మోహన్, రామాంజినేయులు, కేశవ, నాగవేణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**నల్లచెరువు ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

మండలం పరిధిలోని పి కొత్తపల్లి సమీపంలోని మలక వారి పల్లి సామ చేను బైలు సమీపంలో బైక్ అదుపు తప్పి మహిళ రామ లక్ష్మమ్మ 55, మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు గాండ్లపెంట మండలం నల్లసానివారిపల్లి చెందిన రామలక్ష్మమ్మ, చెన్నయ్య దంపతులు ముదిగుబ్బ మండలం సంకేపల్లి లోని వీర నారాయణస్వామి ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా సాము చేయను బైలు సమీపంలో వారు ప్రయాణిస్తున్న బైక్ ఒకసారి గా అదుపు తప్పడంతో బైక్ వెనక కూర్చున్న రామ లక్ష్మమ్మ రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయం అయింది. స్థానికులు గమనించి వాహనం ద్వారా బత్తలపల్లి ఆర్ డి టి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రామలక్ష్మమ్మ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు,

## 18న వాహనాల వేలం

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

యాడికి పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన రికార్డులు లేని వాహనాలను ఈ నెల 18వతేదీ ఉదయం 10 గంటలకు యాడికి పోలీస్‌స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా పట్టుబడిన రెండు ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిళ్ళు, ఒక ఫైన్ వాహనం, ఒక పల్సర్ మోటార్ సైకిల్‌కు సంబంధించి తాడిపత్రి ఆర్టీఓ సమక్షంలో వేలం వేయడం జరుగుతుందన్నారు. కావునా ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొని వాహనాలను పొందవచ్చని సిఐ తెలిపారు.

## నులిపురుగుల నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఏసిడిపివో రెడ్డి రమణమ్మ**

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఏసిడిపివో

కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల పొట్టలో ఏర్పడ్డ నులిపురుగులను నిర్మూలిస్తే చిన్నారులు చురుకుగా, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని ఏసిడిపివో రెడ్డి రమణమ్మకు చిన్నారుల తల్లులకు తెలియచేశారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో ఏసిడిపివో చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషిత ఆహారం, ఈగలు వాలిన తినుబండాలు, దుమ్ము ధూళి పడ్డ ఆహార పదర్థాలు తీసుకోవడం వల్ల, చేతిగోర్లు పెరిగిపోయి అందులో పేరుకుపోయిన మురికితో పొట్టలో నులిపురుగులు ఉత్పత్తి చెందుతాయన్నారు. దీంతో చిన్నారులు అనారోగ్యం పాలవుతారన్నారు. కాయగూరలు శుభ్రమైన నీటితో కడిగి వండుకోవాలని, ఆహార పదార్థాలపై ఎల్లప్పుడు మూతలు కప్పి ఉంచాలని చిన్నారులకు తుల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ రామక్రిష్ణమ్మ, ఏఎన్ఎమ్ శ్యామలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త జయమ్మ, ఆశీర్వాదమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల రంగంలో నూతన విప్లవం

**- జైకా సహకారంతో పాలమిత్రలకు అవగాహన**



సమావేశంలో పాల్గొన్న పాలమిత్రలు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

జైకా సంస్థ సహకారంతో శ్రీజా డైరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తి రంగంలో నూతన విప్లవం తీసుకువస్తున్నట్లు ఏరియా మేనేజర్ సాంబశివారెడ్డి, సూపర్‌వైజర్ హరీష్ నాయుడు, పిఐబి ఎగ్జిక్యూటివ్ సహదేవరెడ్డి పాలమిత్రలకు తెలియచేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మహమ్మదాబాద్ క్రాస్‌లో పాలమిత్రలకు అవగాహ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలమిత్రలను ఉద్దేశించి మేనేజర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ....పాల మిత్రలు మరింత ఆదాయం ఆర్జించాలంటే పరిశుభ్రమైన ప్రమాణాలను పాటించాలన్నారు. అంతే కాకుండా పశువులకు వ్యాధుల సోకకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. షెడ్లలో సరైన వాతావరణం, మేలు రకం గడ్డి, దాణా, పోషక పదార్థాలు సంవృద్ధిగా ఇవ్వాలన్నారు. ఎన్‌డీడీబి సహకారంతో పాలమిత్రుల కుటుంబాల్లో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో 65 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు రూ 20 వేలు స్కాలర్‌షిప్ ఇవ్వనున్నుట్లు ప్రకటించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు అకాంక్షించారు. రూ 20 వేలు స్కాలర్ షిప్ ప్రకటించడంతో పాలమిత్రలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ జైకా, ఎన్‌డీడీబి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం పాలమిత్రలకు ఎగ్జిక్యూటివ్ బ్యాగులు, వాటర్ బాటిళ్లను బహుతులుగా అందచేశారు. ఈ సమావేశంలో పాలమిత్రలు, జైకా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



వైద్య చికిత్సలు చేస్తున్న డాక్టర్ మధన్ కుమార్

పట్టణంలోని నిజాంవలి కాలనీలో ఇక్రా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిభిరానికి ప్రముఖ వైద్యులు సిఎస్ ఇస్మాయిల్ ఆజాద్, డాక్టర్ సివి.మధన్‌కుమార్, తన్విర్ అలీఖాన్, ఎం.మిస్బెల పాల్గొని పేదలకు వైద్య చికిత్సలు అందించారు. వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఆ ప్రాంతంలో నివశించే బిడి కార్మికులకు వృద్ధులు, పిల్లలకు వైద్య చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీపుల్స్ హెల్త్ సొసైటీ నిర్వాహకులు రామకృష్ణ, జివిల్ నరసింహులు, జగన్‌మోహన్, సాంబశివ, బాబ్‌జాన్, ఉదయ్‌లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయం

**కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



మృతుని కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్.కిరణ్

కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్. కిరణ్ మంగళవారం మృతుడు ఎం.నాగరాజు కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయం చేశారు. కాళసముద్రంకు చెందిన నాగరాజు గత ఏడాది డిసెంబర్ 25న కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ళ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. అందుకుగాను కిరణ్ తనవంతు సాయంగా మృతుడి భార్య లక్ష్మిదేవి, కుమారుడు చంద్రశేఖర్‌కు రూ.50 వేలు చెక్కును అందజేశారు. కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగించే నాగరాజు మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని, తనవంతుగా ఈ ఆర్థికసాయం చేసినట్లు ఆయన తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం




విద్యార్థులను అభినందిస్తున్న కౌన్సిలర్ ఇస్మాయిల్

**కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ సిఎ.ఇస్మాయిల్ పేర్కొన్నారు. మంగళవారం కదిరి రూరల్ మండల పరిధిలోని కౌలేపల్లి సమీపంలో ఉన్న సేయింట్‌మేరి ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎ ఇస్మాయిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ.. సెయింట్ మేరీ పాఠశాల కదిరి పట్టణంలో స్థాపించి 20 సంవతసరాలు కావస్తోందని, ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు ఉన్నత శిఖరాలలో స్థిరపడి డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిర పడ్డారన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతోపాటు ఇష్టంగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనమా.. నివాస గృహమా...

**- సొంత ఇంటిలోనే అంగన్వాడీ కేంద్రం**

**- నిద్రవ్యవస్థలో అధికారులు**



ఇంటిలోనే అంగన్వాడి నిర్వహిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

నంబులపూలకుంట మండల పరిధిలోని రామాపురం తండాలో అంగన్వాడీ కార్యకర్త నివాస గృహంలోనే అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని పిల్లలకి ఇవ్వాల్సిన పౌష్టికాహారాన్ని స్వాహ చేస్తున్నారని వెలిచలమల గ్రామంలో ప్రతి నోటా మారు మోగుతోంది. విద్యార్థులకు మెనూ ప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని ఇవ్వండం లేదని స్టాక్ మొత్తం ఇంట్లోనే పెట్టుకొని చోట ముఠా రాజకీయ బలంతో ఆమె చెప్పిందే వేధంగా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు లేకపోలేదు. అధికారులు తనిఖీలు అంతంత మాత్రంగానే ఉండటంతో ఇష్టరాజ్యం. ఈ విషయాన్ని గ్రామస్తులు పలుమార్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ దృష్టికి తీసుకెళ్లారని కానీ ఇంతవరకు అంగన్వాడి సెంటర్‌ని ఇంట్లోనే నడుపుతున్న అంగన్వాడి కార్యకర్తపై చర్యలు తీసుకోని మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందజేసి అంగన్వాడి సెంటర్‌ని వారి ఇంటి నుండి పక్కకు మార్చాలని పలువురు కోరుతున్నారు.

## మామిడి యాజమాన్య పద్ధతులపై అవగాహన

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండలంలోని వెలిచెల మల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతు వై.ప్రతాప్ రెడ్డి పొలంలో మామిడి తోట యాజమాన్యం పద్ధతులపై ఉద్యాన అధికారి ఎస్. ప్రతాప్ రెడ్డి గ్రామంలోని మామిడి సాగు చేస్తున్న రైతులకు మామిడి యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి పూత, పిందె దశలో ఉండడం వలన రసాయనిక మందులు ఏవి పిచికారి చేయకూడదని తెలిపారు. పిందెలు బఠానీ, గోలి సైజు వచ్చిన తర్వాత 0:52:34 3గ్రా/లీ., ఫార్ములా 4 3గ్రా/లీ., బోరాన్ 1గ్రా /లీ. పిచికారి చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..ఎపిఎఫ్ఆర్ (రైతు విశిష్ట సంఖ్య) ఆయా గ్రామాల్లో ఇంకా నమోదు చేయించుకోని రైతులు ఈ నెల 25వ తేదీలోపు చేయించుకోని యెడల వారికి పీఎం కిసాన్ మొదలగు ప్రభుత్వ పథకాలు అందవని తెలియజేశారు. అలాగే ఈ పంట నమోదు ఈనెల 20వ తేదీలోపు పూర్తి చేసి 25వ తేదీలోపు ఈ కేవైసీ పూర్తి చేయాలని రైతులకు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**కార్యకర్తల సమావేశంలో నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ మెంబర్ సోమ్లా నాయక్

**నల్లమాడ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ మెంబర్ సభావత్ సోమ్లా నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవంకపల్లి, చారుపల్లి, బడవాండ్లపల్లి 139, 141 బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశానికి సోమ్లా నాయక్ తో పాటు సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కోట్ల మంజునాథరెడ్డి, కన్వీనర్ శంకర లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రామంలో అయితే పార్టీ బలహీనంగా ఉందో గుర్తించి ఆ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వాటిని పొందే విధంగా వారిలో చైతన్యం కల్పించాలని, తద్వారా పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కుటుంబ సాధికార సారథులు సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



కస్తూరిబా గాంధీ స్కూల్ విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్న ఎస్ఓ శిరీష,

**నల్లచెరువు ఫిబ్రవరి ,17 ప్రభాత వార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్, డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో అన్ని గవర్నమెంట్ స్కూల్ , ప్రైవేట్ స్కూలు మరియు అంగన్వాడి స్కూల్ నందు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరముల పిల్లలకు అర్థమాత్ర అనగా 200 ఎమ్ ఎల్ రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరంల వరకు ఒక్క మాత్ర అనగా 400 ఎం.ఎల్ మాత్రమే పిల్లలకు టాబ్లెట్స్ వేశారు మొత్తం స్కూల లోని పిల్లలకు 5512 మందికి పిల్లలకు టాబ్లెట్స్ వేసామని మాత్రలు పంపిణీ కార్యక్రమం ఈనెల 24వ తేదీ వరకు వేయడం జరుగుతుందని డాక్టర్ అలేఖ్య తెలిపారు ఈ కార్యక్రమంలో పీహెచ్ఎం భారతి, కస్తూరిబా గాంధీ స్కూల్ ఎస్ ఓ శిరీష, సూపర్వైజర్ సుధాకర, సూపర్వైజర్ రెడ్డమ్మ, సూపర్వైజర్ మహబూబ్ బాషా, హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా వలి మరియు ఏఎన్ఎంలు, ఎమ్మెల్యే హెచ్ పి లో, ఆశలు వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**యల్లనూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

యల్లనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం వైద్యాధికారి డాక్టర్ లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మొత్తం 2446 మంది విద్యార్థులకు గాను 2394 మంది విద్యార్థులకు ఈ మాత్రలను పంపిణీ చేసి 98 శాతం నమోదు చేశారు. నులిపురుగుల వల్ల ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, రక్తహీనత, ఎగుదుదల లోపం వంటి సమస్యలు వస్తాయని వీటి నివారణ కోసం ఈ ఆల్బెండజోల్ మాత్రలు పనిచేస్తాయని వైద్యాధికారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి.శివసాయి, సిహెచ్ఓ మధుకుమార్, సూపర్‌వైజర్లు హాజివలి, జయినూబీ, ఏఎన్ఎం సోమలత, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జాదారులు నుండి కాపాడండి



తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు, దివ్యాంగులు

**తలుపుల,ఫిబ్రవరి17, ప్రభాతవార్త**

తలుపులలో కోట గోడ ఆనుకుని చుట్టూ ఉన్న 4 11 సర్వే నెంబర్ 8 ఎకరాల 16 సెంట్లు ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా కాపాడాలని తలుపుల తహశీల్దార్ కు సిపిఐ పార్టీ నాయకులు, దివ్యాంగులు నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేశారు. తలుపుల తహశీల్దార్ కార్యాలయం కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూములు లేట్ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ భూములు కబ్జా చేసి మూడు పోషన్లో పునాదులు వేసి నిర్మించారు. అక్కడే అనుకుని దాదాపు 30 సెంట్లు ప్రభుత్వ భూమిని కొంతమంది జెసిబి లతో క్లీన్ చేసి కబ్జాకు సిద్ధంగా ఉన్నారని ఈ స్థలాలను దివ్యాంగుల భవనానికి ఉపయోగించాలని కోరారు మండలంలో దాదాపు 500 మంది దాకా దివ్యాంగులు పలు పనులు మీద తలుపులకు వచ్చినప్పుడు కాలకృత్యము లు తీర్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని అర్జీలు ఇచ్చిన దివ్యాంగుల భవనం ఇంతవరకు నిర్మించలేదు ఈ స్థలాన్ని దివ్యాంగుల భవనానికి, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయానికి ఇవ్వాలని కోరారు.తలుపుల పేరు రావడానికి ముఖ్య కారణం తలుపుల కోట ముందు ఉన్న తలుపులే కారణమని పెద్దలు చెబుతుంటారు. కోట గోడ లోపల ఆనుకొని ఉన్న భూమిని కబ్జా చేసి కంచి కూడా వేశారు ఈ భూముల విలువ సెంటు లక్షలలో పలుకుతుంది అధికారులు మోనంగా ఉంటే తలుపులు మూసేసి కోట అంతా మాదే అని చెప్పేవాళ్ళు చాలామంది ఉన్నారు అధికారులు ఇప్పటికైనా మేల్కొని తలుపుల టౌన్ లో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ అవసరాలకు వాటిని ఉపయోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తలుపుల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జగిల ఈశ్వరయ్య డిహెచ్పిఎస్ సమితి జిల్లా కార్యదర్శి అంజన్న బాబు, సిద్దయ్య ఎల్వి రమణ, మండల వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ వేసిన రైతులు జిప్సం ఉపయోగించాలి




రైతులతో మాట్లాడుతున్న ఏవో

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలోని వేరుశనగ వేసిన రైతులందరూ వేరుశనగ అధిక దిగుబడి రావాలంటే జిప్సం ను ఉపయోగించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కుమార్ తెలిపారు. మంగళవారంఅనంత రూరల్ మండలం కామారుపల్లి మరియు గొల్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట్,కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంట లో పంటలు ఊడలు దిగు దశలో ఎకరాకు 200 కేజీలు జిప్సం వేసుకున్నట్లయితే పొలం బాగా గుల్ల పారీ ఊడలు ఎక్కువగా వచ్చి,ఎక్కువ దిగుబడి వచ్చి,కాయ సైజు నాణ్యతగా ఉండి నూనె శాతంకూడాపెరుగుతుందాన్నారు.అలాగే ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ప్రతి రైతు ఇన్స్టాల్ చేసుకోవాలని రైతు లకు తెలిపారు.అలాగే యూబారైజెషన్ కిసాన్ డ్రోన్ యాప్ కూడా ప్రతి రైతు మీ ఫోన్ఇన్స్టాల్చేసుకోవాలన్నారు. ప్రతి రైతు మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్రిజిస్ట్రేషన్,చేసుకోవాలన్నారు.అలాగే ప్రతి రైతు రబీ సీజన్ లో సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కింద అలాట్మెంట్ చేసిన ప్రతి రైతు సేవా కేంద్రం నుంచి మట్టి నమూనాలు సేకరించి తొందరగా పంపవలసిందిగా ఆ గ్రామ ఎంపీఈ ఓ మరియు జడ్.బి.యన్ ఫ్ సిబ్బంది కలిసి తొందరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇక మీదట ప్రతి రైతు కూడా మీరు తమ పంటను మీరే నమోదుచేసుకోవచాన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి యు.భాగ్యశ్రీ, యం.పి.ఈ.ఓ రేష్మ ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



సిండికేట్ నగర్‌లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అనంత రూరల్ మండలంలోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమం అన్ని పాఠశాలలు అంగన్వాడి తదితర కేంద్రాల్లోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన తర్వాత 12 సం.లోపు పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలో సగం, 2-19 సం.ల లోపు వారికిమింగించారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలంటే ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగనిరోధకశక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలువేసుకోవాలన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని, దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని, అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులి పురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. తద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించ వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలం లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో మంగళవారం ఏదేని కారణం చేత డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా ఫిబ్రవరి 24న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

